
ఈవారం కథ



# నువ్వే నా రమణి

◆ పి. బాలాజి ◆

**ఆఫీసు నుండి అలసటగా ఇంటికి వచ్చి తలుపు తట్టేసరికి... తలుపు తీసి ఎదురుగా రతీదేవిలా అలకంరించుకొని వున్న భార్యను చూసేసరికి... అలసట స్థానంలో సంతోషం ఆక్రమించుకోసాగింది**

"ఏమిటి విశేషం? ఈ రోజు చాలా అందంగా కన్పిస్తున్నావ్?" ప్రశ్నించాడు భార్యని.

"విశేషాలు ఏమీ లేవు. తొందరగా స్నానం చేసి రడీ అవ్వండి. 'కిలాడి రాజా' సినిమాకు వెళ్దాం" అంది నీలవేణి భర్తతో.

"ఓహో సినిమా కోసం షోకు చేసుకొని రడీగా వున్నావన్నామాట"

"మరి ఎందుకనుకున్నారు పాపం?"

"అందుకేమో అనుకున్నానోయ్..." భార్యను కౌగిలిలోకి తీసుకుంటూ.

"మీకెప్పుడూ అదే ధ్యాస... ముందు స్నానం చేసి రడీ అవ్వండి..." అంటూ కౌగిలిలోంచి బయటపడింది నీలవేణి.

స్నానం చేసి డ్రస్ చేసుకుంటున్నా భర్త దగ్గరకు కాఫీ కప్‌తో వచ్చి...

"ఏమండీ ఈ రోజు సినిమా చూసిన తర్వాత ఏదన్నా హోటల్లో భోంచేసి వద్దామండీ" గోముగా చెప్పింది భర్తతో.

"అలాగే లేవోయ్..." అంటూ కాఫీ కప్ అందుకున్నాడు నవీన్.

స్కూటర్‌పై సినిమా హాలు వైపు వెళ్తున్న నవీన్ కంటికి మల్లెపూలు అమ్ముతున్న కుర్రాడు కన్పించేసరికి స్కూటర్ ఆపి...

"ఓ రెండు మూరలు యివ్వు" అన్నాడు.

భార్య వాటిని తలలో పెట్టుకుంటుంటే...

"బెడ్ మీద చల్లుకునేందుకు తీసుకోమంటావా?" అన్నాడు గుసగుసగా. ఆమె మాత్రమేవినేటట్టు.

"ముందు మల్లెపూలకి డబ్బులివ్వండి సినిమా టైం అవుతోంది" తొందర చేసింది నీలవేణి.

◆◆◆

స్కూటర్ గేరు మారుస్తూ... "నేనడిగిందానికి సమాధానం చెప్పలేదు" అన్నాడు.

"చెప్పింది విన్పించలేదేమో పాపం... ఇంకా రెండు రోజుల తర్వాత మళ్ళీ చెప్తాను లెండి"

"ఏం ఇప్పుడు మళ్ళీ చెప్పకూడదా?"

"ఇప్పుడు చెప్తే అందం ఉండదు లెండి."

అంతలో సినిమా హాలు వస్తే... స్కూటర్ తీసుకెళ్లి పార్క్ చేసి... భార్య దగ్గరకు వచ్చి చేతిలో డబ్బులిచ్చి... టికెట్స్ తెమ్మన్నాడు నవీన్.

భార్య క్యూలోకి వెళ్ళిన తర్వాత పాన్ షాప్ దగ్గరకు వెళ్ళి ఓ రాంప్యారీ పాన్ కట్టించుకొని రెండు గోల్డ్‌ఫ్లేక్ కింగ్ సైజు సిగరెట్లు కొనుక్కొని ఓటి వెలిగించుకుని పాన్ నోట్లో వేసుకున్నాడు. సిగరెట్ పొగను గట్టిగా పీల్చిన నవీన్ ఆలోచనలు... తొందరగా సినిమా పూర్తి చేసుకొని ఎప్పుడెప్పుడు ఇంటికి వెళ్ళిపోదామా? అని వున్నాయి.

"ఏంటి ఆలోచిస్తూ నిల్చున్నారు? రండి థియేటర్‌లోకి పోదాము" అని భార్య. పిలిచేసరికి లోకంలోకి వచ్చి... లోపలకు వెళ్ళాడు నీలవేణి తో

❖ ❖ ❖ ❖ ❖ ❖

థియేటర్‌లోని లైట్లన్నీ ఆర్పి తెర



◆◆◆

**మీరు ఏ శిక్ష విధించినా ఆనందంగా అనుభవించేందుకు రడీగా ఉన్నాను.**

◆◆◆

◆◆◆

**మీకెప్పుడూ అదే ధ్యాస. ముందు స్నానం చేసి రడీ అవ్వండి.**

◆◆◆

మీద సినిమా టైటిల్స్ పడేసరికి నీలవేణి భుజం మీద వున్న చేతులు కొద్దిగా క్రిందికి దించాడు నవీన్.

భర్త భుజం మీద తల వాలుస్తూ... "ఓ రెండు గంటలు బుద్ధిగా వుండండి" అంది.

ఆమె మాటలు విన్పించనట్లుగా తనపని తాను చేసుకోసాగాడు.

నీలవేణి సినిమాలో లీనమైంది.

నవీన్ మాత్రం ఒక్కసారిగా తన ఆలోచనల్ని సంవత్సరం క్రితంకి నడిపించాడు...

"నీలూ... ఈ రోజు సినిమాకు వెళ్దామా?"

"వద్దండీ ఇప్పటికే మీతో ఎక్కువగా కలసి మాట్లాడు తున్నానని మా అమ్మకు అను మానంగా వుంది."

"అలాగైతే తొందరలో లైసెన్స్ తీసుకుందాం."

"అందుకు మీ తల్లితండ్రులు ఒప్పుకోవాలిగా?"

"ఎందుకు ఒప్పుకోరు నీలూ. కుందనం బొమ్మలాంటి నువ్వు కోడలుగా వస్తుంటే ఎవరైనా సంతోషిస్తారు."

"మీరేమో మంచి ఉద్యోగం చేస్తున్నారు... కాబట్టి మీ వాళ్ల ఎక్కువ కట్నం అడగవచ్చు అది మా తల్లితండ్రులు ఇవ్వలేక పోతేనో?"

"అదా నీ అనుమానం... మా నాన్న వరకట్నం విషయంలో పూర్తి వ్యతిరేకతని పాటిస్తాడు. ఆయన ఆ రోజుల్లోనే మా అమ్మని ఆదర్శ వివాహం చేసుకున్నాడట. తెలుసా?"

"ఏమోనండీ నాకైతే భయంగా వుంది."

"సరే నీ భయం పూర్తిగా పోగొడుతాను ముందు సినిమాకు తయారవ్వు... నేను ముందుగా నర్తకీ హాలు దగ్గర నీ కోసం ఎదురు చూస్తుంటాను."

"అది బోర్ సినిమా కదండీ... ఏదైనా కొత్త సినిమాకు వెళ్తే బాగుంటుంది."

"మనం వెళ్ళేది సినిమా చూడ డానికి కాదు... కాబట్టి డొక్కు సినిమాకు వెళ్తే జనం తక్కువ వుంటారు... మనకు ఫ్రీగా వుంటుంది... కనుక నర్తకీ థియేటర్ దగ్గర వెయిట్ చేస్తుంటాను" అంటూ ఆమె సమాధానం కోసం ఎదురు చూడకుండా పెరట్లోనుండి తన గదిలోకి వచ్చేసాడు నవీన్.

తను వుంటున్న ఈ రెండు గదుల పోర్షన్‌కి ఓనర్ అయిన రఘురామయ్య రెండవ అమ్మాయి... నీలవేణి.... నవీన్ ప్రేమిస్తోన్నా మొదటి అమ్మాయి కూడా ఆమే...

అదృష్టవశాత్తూ సినిమాలలోలా ఇద్దరి కులాలూ ఒకటే కాబట్టి ఓ సమస్య దానంతట అదే పరిష్కరింటుకుంది. అప్పుడప్పుడూ ఇలా దొక్కు సినిమాలకు వెళ్ళడం ఇద్దరికీ అలవాటే... పెళ్ళయిన తర్వాత మాత్రమే క్రొత్త సినిమాలు చూడాలని నిర్ణయించుకున్నాడు నవీన్.

అల్లరి శృతి మించిన నవీన్ చేతి మీద గట్టిగా భార్య గిల్లేసరికి ఊహాలోకాల్లోంచి ఊడి వాస్తవంలో పడ్డాడు.

"అలవాటైన పని మాను కోవడమంటే కొంచెం కష్టంగానే వుంటుంది నీలూ..."

"అలాగైతే మళ్ళీ మనం పాత సినిమాలు వెతుక్కోవలసిందే..."

"అదే మేలులా వుంది" కొంటెగా సమాధానం చెప్పాడు.

సినిమా హాలు నుంచి బయటకు



# ఆనందంగా ఉంది



'శ్రీసీతారాయ్యగారి మనవరాలు' చిత్రం ద్వారా మంచి నటిగా గుర్తింపు తెచ్చుకున్న మీనా నేడు తెలుగులో అగ్ర నటులందరితో నాయికగా నటించింది. మీనా నటించిన చిత్రాల్లో సక్సెస్ శాతం ఎక్కువగా ఉంది. గత వర్షం రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన నంది అవార్డుల్లో మీనాకు ఉత్తమ నటి అవార్డు వచ్చింది. చిన్న వయస్సులో ఉత్తమనటి అవార్డు అందుకున్న ఘనత కూడా మీనాకు దక్కింది. "ఈ అవార్డు రావడంపట్ల తనకు ఎంతో ఆనందంగా ఉందని, భవిషత్తులో క్యారెక్టర్ల పట్ల మరింత శ్రద్ధ వహిస్తానని" వచ్చిరాని తెలుగులో మీనా అంది. ప్రస్తుతం తాను ఆరు చిత్రాల్లో నాయికగా నటిస్తున్నట్లు కూడా మీనా చెప్పింది.

- నారాయణరాజు.

---

వచ్చిన తర్వాత మంచి హోటల్‌కి వెళ్ళి భోజనం చేసి ఇంటికి వెళ్ళిన నవీన్... నీలవేణిని కౌగిలిలో బంధించాడు.

"వుండండి కొద్దిగా డ్రస్ చేంజ్ చేసుకోనివ్వండి"

"నేను చేస్తాగా ఆ పని నీకెందుకు కష్టం" అన్నాడు.

దారిలోనే చెప్పాను మీకు ఇంకో రెండు రోజులు ఆగాలని" అంది.

"అంటే..?"

"అర్థంకాలేదా పాపం" అంటూ కప్ బోర్డ్‌లో వున్న కేర్‌ఫ్రీ ప్యాకెట్ వైపు చూపే సరికి సంతోషం స్థానంలో ఫ్లాష్‌లా నిరుత్సాహం వచ్చేసింది నవీన్‌కి.

"అబ్బాయి గారి ముఖం ఎందుకో అలా మాడిపోయింది పాపం" కొంటెగా అంది నీలవేణి.

"పొంగుతున్న పాల మీద చల్లటి నీళ్ళు చల్లినట్లు చెప్పావుగా చావు కబుర్ని ఇంకేలాగుంటుం దేమిటి మొహం" అన్నాడు నవీన్.

"రెండు రోజులో కదండీ ప్లీజ్..." అంటూ ముద్దిచ్చే సరికి ఆనందంగా కౌగిలిలోకి తీసుకున్నాడు భార్యను.

❖ ❖ ❖ ❖ ❖ ❖

ఆఫీసులో లంచ్ అవర్‌లో కొలీగ్స్ అందరూ కలసి సెక్స్ ఎడ్యుకేషన్ ఆవశ్యకతను గూర్చి చర్చించుకుంటున్నారు...

అప్పుడు నవీన్...

"మన దేశంలో సెక్సంటే చాలామందికి షరైన అవగాహన లేదు. అందుకని సెక్స్ ఎడ్యుకేషన్ ఆవశ్యకత మనకు ఎంతో వుంది" అన్నాడు.

"అంటే పాఠ్య పుస్తకాలలో సెక్స్ గూర్చి రాయాలంటావా?" ప్రశ్నించాడా కొలీగ్ రాకేష్.

"పాఠ్య పుస్తకాల్లో రాయాలని కాదు... కాకపోతే దానిని మరీ సీక్రెట్‌గా వుంచకూడదని నా అభిప్రాయం... అసలు మీకో విషయం చెప్తాను వినండి...

చిన్న పిల్లలు ఒక్కోసారి... డాడీ నేను ఎలా పుట్టాను? అని ప్రశ్నిస్తుంటారు. దానికి మనం ఎంతో నేర్పుగా నిజం వారికి తెలిసేటట్లు బోధించవచ్చు. కాని ఎందుకో చెప్పం... భగవంతుడు నిన్ను పుట్టించాడు బాబూ... అని తేలిగ్గా సమాధానం చెప్పేస్తాము. అది ఎంతో తప్పు తెలుసా?"

"అలాగైతే వాడు ఎలా పుట్టిందీ వివరంగా చెప్పాలా?" ప్రశ్నించాడు కొలీగ్ కృష్ణ.

"వివరంగా చెప్పాలా? వద్దా? అనే విషయం గూర్చి నేను మాట్లాడను కానీ నాకు మాత్రం ఇంటర్ మీడియట్ చదివేటప్పుడు కూడా పిల్లలు ఎలా పుడతారో అన్న అనుమానం పూర్తిగా మనస్సుని ఆక్రమించుకొని వుండేది. నాలాంటి ఇంకో అమాయకుణ్ణి ప్రశ్నిస్తె వాడేమని సమాధానం చెప్పాడో తెలుసా? మనం అమ్మ పొట్టలో పెరుగుతాం... కొంచెం పెద్దయిన తర్వాత అమ్మ పొట్టకోసి మనల్ని బయట తీస్తారంట. అలా కొసేటప్పుడు ఒక్కోసారి ఆ కత్తి మనకు కూడా తగులుతుందట... నాకు చూడు తల మీద గాటు. అలా కొసేట ప్పుడే తగిలిందట మానాన్న చెప్పాడు అన్నాడు.

అది నిజమేనని నమ్మాను నేను అప్పట్లో" అన్నాడు కొలిగ్ రాకేష్.

అప్పట్లో నీకా అనుమానం వచ్చిందంటే నమ్మవచ్చు. కానీ ఇప్పట్లో పిల్లలకి అటువంటి అనుమానాలు చచ్చినా రావు... నేను చెప్పింది నిజం కాదనుకుంటే రేపు ఓ ఎలిమెంటరీ స్కూల్ పిల్ల వాడిని అడుగు నువ్వెలా పుట్టా వని... పిండం స్టేజ్ నుండి నీకు క్లియర్ కట్‌గా చెప్తాడు సరేనా" ఇంకో కొలీగ్ మహేష్ చెప్పాడు.

నవీన్ ఏదో చెప్పబోయేం తలో... ప్యూన్ వచ్చి...

"సార్ మిమ్ముల్ని జి.ఎం. గారు పిలుస్తున్నారు" అని నవీన్‌తో చెప్పేసరికి వారి డిస్కషన్స్‌కి తెరపడింది.

❖ ❖ ❖ ❖ ❖ ❖

బెడ్‌రూమ్‌లో సెక్స్... సైన్స్ పుస్తకం చదువుతూ వున్నా భర్తను చూసి...

"ఎప్పుడూ లేనిది కొత్తగా ఇప్పుడు ఇలాంటి పుస్తకాలు చదువుతున్నారేమిటి?" అంటూ ప్రశ్నించింది నీలవేణి.

"ఏమీ లేదోయ్ శ్రీమతీ... అసలు నేను నిన్ను తృప్తి పరచగలుగుతున్నానా లేదా?" అన్నాడు నవీన్.

"మీ కెందుకొచ్చింది ఆ అనుమానం?"

"చాలామంది భార్యాభర్తలు కేవలం ఎదో చేస్తున్నాం అంటూనే కాపురం చేస్తారట... ఒకవేళ మనం కూడా అలాంటి కోవకే చెందుతామా అని అనుమానం?"

"పెళ్ళయిన ఇన్ని రోజులకు మీకెందుకొచ్చిందండీ ఆ అను మానం?"

"నీలూ... జోక్‌గా తీసుకోవద్దు నిజంగా అడుగుతున్నాను చెప్పు?"

"ఇలాంటి పుస్తకాలు చదివే మీరు చెడిపోతున్నారని నా అనుమానం."

"ఇది చెడిపోయే పుస్తకాలు కాదే ఎంతో వుపయోగపడే పుస్త కాలు తెలుసా?"

"అవున్లేండి సంబడం... ముందు లైటు తీసేసి పండు కోండి" వ్యంగ్యంగా అంది నీలవేణి.

"ఏం లైటు వుండకూడదా?" కొంటెగా అన్నాడు నవీన్.

"మీ అల్లరి మరీ మితిమీరి పోతుంది..." అంటూ లైటు తీసేసి

భర్త ప్రక్కకు చేరింది.

"నీలూ డియర్..." అంటూ ఆమెను ఎక్కడెక్కడో స్పృశిస్తూ... మత్తెక్కించసాగాడు.

కొద్దిసేటికి ఆమె పాములా బుసకొట్టసాగింగి....

నవీన్ మాత్రం తను ఏం చేస్తున్నాడో... ఎలా చేస్తున్నాడో కాని ఆమె మాత్రం ఈ లోకంలో లేదు ప్రస్తతం.

నవీన్ మాత్రం ఈ లోకంలోనే వున్నాడు... తను చదివిన పుస్తకాన్ని మననం చేసుకుంటూ వున్నాడు.

నీలవేణి ఈ లోకంలో లేనప్పుడు... నవీన్ రమణీ రమణీ అంటూ కలవరించడం అస్పష్టంగా విన్న నీలవేణి చప్పున ఈ లోకంలోకి వచ్చింది.

అప్పుడు ఈ లోకంలో లేని నవీన్ రమణీ రమణీ అంటూ కలవరిస్తూనే వున్నాడు.

అదే క్షణంలో భర్త మీద బలమైన అనుమానాన్ని పెంచుకోసాగింది నీలవేణి.

ఈ లోకంలోకి వచ్చిన నవీన్‌కి మగతగా వండుకుని వున్నా నీలవేణి కన్పించేసరికి... "నీలూ... బాగా అలసిపోయినట్లు వున్నావు?" అన్నాడు.

"అవును మీ గురించి ఇప్పటి వరకూ ఆలోచించి ఆలోచించి మానసికంగా చాలా అలసిపోయాను" అనుకుంది మనస్సులో.

"నీలూ... ఈ బుక్ చదువుతావా?" ప్రశ్నించాడు నవీన్.

"వద్దండీ..." అంది ముక్తసరిగా.

అప్పుడు కనుక నీలవేణి ఆ బుక్ చదివి వుంటే కథ ఇంకో మలుపు తిరిగి వుండేదేమో?

❖ ❖ ❖ ❖ ❖ ❖

మరుసటి రోజు ఆఫీసులో లంచ్ అవర్‌లో సెక్స్ సైన్స్ బుక్ మహేష్‌కి తిరిగి ఇచ్చేస్తూ...

"ఇది నిజంగా అందరూ చదవదగిన పుస్తకమోయ్... ముఖ్యంగా క్రొత్తగా పెళ్ళయిన వాళ్ళు తప్పక చదవాలి.... మిగిలిన భాగాలు కూడా నీ దగ్గరుంటే ఇవ్వవోయ్" అన్నాడు నవీన్.

"రేపు తెచ్చిస్తానండీ..." అన్నాడు మహేష్.

సాయంత్రం ఇంటికి వచ్చిన భర్తకు ముభావంగానే కాఫీ కప్ అందించింది నీలవేణి. కాఫీ కప్ అందుకున్నాడు నవీన్....

"ఏమిటోయ్ అదోలా వున్నావ్? ఒంట్లో ఏమన్నా బాగా లేదా?" అన్నాడు.

"ఒంట్లో బాగానే వుంది... కానీ రమణి ఎవరో అర్థం కావటం లేదు" అనుకుంది మనస్సులో... పైకి మాత్రం ఏం సమాధానం చెప్పకుండా ముభావంగానే వంటింట్లోకి వెళ్ళిపోయింది నీలవేణి.

నీలవేణి మనస్సులో మాత్రం రమణి ఎవరో గానీ... తన భర్తకు తప్పకుండా ఆమెతో ఏదో సంబంధం వుండి తీరుతుంది" అని నిర్ణయించుకుంది.

అలా మనస్సుల్లో అనుమానం వున్న ఏ స్త్రీ తన భర్తతో మనస్పూర్తిగా కాపురం చేయలేదు.

నీలవేణి ప్రవర్తన ఎందుకో ఆ రాత్రి బెడ్ రూంలో వేరే విధంగా వుందని తెలుసుకున్నాడు నవీన్...

ప్రతి చిన్న విషయానికి భర్తని ఏదో మాట అనసాగింది నీలవేణి.

చాలావరకు ఎంతో ఓపికగా సర్దుకుపోసాగాడు నవీన్... కానీ అతను పూర్తిగా సర్దుకుపోలేడు కదా? అందుకే ఓ వారం రోజుల తర్వాత...

నవీన్ నీలవేణి మధ్య పూర్తిగా మాటలు కూడా కరువయ్యాయి. రాత్రి పూట పడకలు కూడా వేరయ్యాయి.

మనస్సులో నీలవేణికి కొద్ది రోజులు పుట్టింటికైనా వెళ్ళిపోతే బాగుంటుంది అనుకుంది. కాని వెళ్ళితే... ఎందుకొచ్చావంటే? వాళ్ళాకేమీ సమాధానం చెప్పాలో తెలియలేక పోలేకపోయింది.

కానీ... మనస్సులో మాత్రం ఎలాగైనా పుట్టింటికి ఓ వారం రోజుల లోపల వెళ్ళిపోవాలని నిర్ణయించుకుంది.

❖ ❖ ❖ ❖ ❖ ❖

మరుసటి రోజు... భర్త ఆఫీసుకి వెళ్ళిన తర్వాత...

టేబిల్ మీద వాణిశ్రీ ముఖచిత్రం కలిగిన మయూరి వీక్లీ కన్పించేసరికి యధాలాపంగా వీక్లీని తిరగేసింది...

ఆ వీక్లీని ముందు ముందు తమ సంసారిక జీవితంలో పన్నీటి జల్లులు కురిపించబోతుందని నీలవేణికి ఆ క్షణంలో తెలియదు.

ఒకవేళ ప్రస్తుతం నీలవేణి కనుక మయూరి వీక్లీ తిరగ వేయకుండా వుంటే కథ ఎలా వెళ్ళి ఉండేదో?

అలా పేజీలు తిరగ వేస్తున్న నీలవేణి కంటికి...

"వేలాది పాఠకుల సమస్యలకు పరిష్కారం మార్గం చూపిస్తున్న అక్షర విజ్ఞానం" అన్న అక్షరాలు. దాని క్రింద గుండ్రంగా దాంపత్య జీవనం అన్నా పెద్ద అక్షరాలు... సెక్స్ విజ్ఞానం అన్న చిన్న అక్షరాలతో పాటు డా. జైహింద్‌రెడ్డి అన్న అక్షరాలు కూడా కన్పించాయి.

ఓహో ఈయన ప్రశ్నలకు సమాధానాలు రాస్తారు కాబోలు... అయినా సెక్స్ సమస్యలకు సమాధానాలేమిటి చదివేది? అని పేజీ త్రిప్పబోయింది.... కానీ అంతలోనే అదే పేజీలో బాక్స్

## బాయ్‌ఫ్రెండ్ వాయిదా

పూజాభట్ నాయికగా కె.ఎస్. రామారావు నిర్మించతలపెట్టిన 'బాయ్‌ఫ్రెండ్' చిత్రం మరోసారి వాయిదా పడింది. ఎప్పటి నుంచో త్వరలో అతి త్వరలో ప్రారంభమవుతుందని ప్రచారం జరిగిన ఈ చిత్రం నేడు తెలుగు పరిశ్రమలో ఏర్పడిన 'స్లంప్' ప్రభావం వల్ల రెండు నెలలు వాయిదా వేసినట్లు నిర్మాత తెలిపారు. డా. అంబేద్కర్ చిత్రానికి దర్శకత్వం వహించి ప్రతిభావంతునిగా గుర్తింపు తెచ్చుకున్న భరత్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. ఈ అవకాశం కోసం ఆయన ఎదురు చూస్తున్నారు. కాని కాలం కలిసిరావాలి కదా!



- నారాయణరాజు.

## ఈవారం కథ



"నాకు నెరవేరని కోరికలూ లేవు— వివాద పడదగిన అంశాలూ లేవు, ఇప్పుడు నా వెంట పడుతున్నారు నిర్మాతలు. రేపు నా గ్లామరు తగ్గినప్పుడు నా ఇంటి ఛాయలకే రారు!

— శ్రీదేవి.

కట్టిన నల్లటి పెద్ద అక్షరాలు ఆమె కళ్ళను ఆకర్షించాయి... వెంటనే కళ్ళు ఆ అక్షరాల వెంట పరుగెడసాగాయి...

"శృంగారానికి ఉపక్రమించేముందు మీ ముందున్న భాగస్వామి కాకుండా, ఏ ఇతర అమ్మాయినో ఊహించుకుంటు..."

అన్న అక్షరాలు చదివేసరికి... దానికి సంబంధించిన ప్రశ్నా సమాధానం కూడా చదవాలనిపించి... చదివిన తర్వాత... ఆమె ఆలోచనలు భర్త రమణిని కలవరించిన రాత్రిలోకి వెళ్ళాయి...

చాలా సేపు ఆలోచించిన తర్వాత ఎందుకో భర్త మీద అనుమానం కొద్ది కొద్దిగా తొలగి దాని స్థానంలో ప్రేమ ఆక్రమించుకోసాగింది...

ఆ రాత్రి భర్తతో... అయిష్టంగా కాకుండా... చాలా సహకరించింది నీలవేణి... భార్య ప్రవర్తన నవీన్‌కి ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించింది... అదే మాట భార్యతో...

"ఏమండీ శ్రీమతిగారూ... ఇన్ని రోజుల ఎడబాటు... అదే రాత్రులు పడకలు వేరైన ఎడబాటు తమర్ని పూర్తిగా మార్చేసినట్లు వుందనుకుంటాను" అన్నాడు కొంటెగా.

"సారీ అండీ మిమ్మల్ని మానసికంగా చాలా హింసించినట్లున్నాను క్షమించండి" అంటూ భర్త కౌగిలిలో గువ్వలా వొదిగిపోయింది నీలవేణి.

"నన్ను అలా మానసికంగా హింసించినందుకు నీకు శిక్ష ఏమిటో తెలుసా?"

"మీరు ఏ శిక్ష విధించినా నేను ఆనందంగా అనుభవించేందుకు రడీగా వున్నానండీ" అంది భర్తతో.

"సరే అలాగైతే వరుసగా ఓ వారం రోజులు మనం పాత సినిమాలు చూసెయ్యాలి" అన్నాడు నవీన్.

"అలాగేనండీ" అంది నీలవేణి.

ఓ ఐదు రోజులు పాత సినిమాలు చూసిన తర్వాత...

"ఏమండీ... సెక్సే విజ్ఞానానికి సంబంధించిన మంచి సినిమా ఏదో గీతలో ఆడుతోందట. ఆడవాళ్ళకు ప్రత్యేకమైన షోలున్నాయట... మీరు అనుమతిస్తే... వెళ్తానండీ" గోముగా అంది భర్తతో బెడ్ రూమ్‌లో...

"నీలో ఇలాంటి మార్పు వచ్చిందంటే నిజంగా చాలా ఆనందించాల్సిన విషయం నీలూ... తప్పకుండా వెళ్ళిరా" అన్నాడు నవీన్.

సినిమా నుండి వచ్చేసరి సెక్స్ సైన్స్ పుస్తకం చదువుతున్న భర్తను చూసి...

"అబ్బా... అందులో ఎన్నో తెలుసుకోవలసిన విషయాలు వున్నాయండీ... మీరు కూడా తప్పక చూడండి" అంది నీలవేణి.

"అలాగే లేవోయ్... ఈ పుస్తకం చదువుతావా" అంటూ భార్యకు పుస్తకం ఇచ్చాడు.

పుస్తకం తీసుకుంటూ...

"ఇది ఇంతకు ముందు తెచ్చి చదివారు కదండీ...?" అంది.

"అవును. చదివాను... మళ్ళీ చదువుదామని తెచ్చాను" అన్నాడు.

యధాలాపంగా పుస్తకాన్ని తిరగేసిన నీలవేణి కంటికి తను మయూరి వీక్లీలో చదివిన ప్రశ్నలాంటి ప్రశ్నే కన్పించింది... అందుకు సమాధానంగా...

"...ఉదాహరణకు మీరు మీ భార్యను సంభోగించేటప్పుడు ఆమెను గూర్చి కాకుండా ఏదైనా ఆడదాన్ని గూర్చి రమణి రమణి అని తలచుకో మనస్సులో" అన్న అక్షరాలు చూసేసరికి...

"రమణీ రమణీ అని మనస్సులో తలచుకోమంటే... పైకే తలచుకున్నారన్న మాట.." అని మనస్సులో అనుకొని ముసిముసిగా నవ్వుతున్న భార్యను చూసి...

"ఎందుకు నీలో నువ్వే నవ్వుకుంటున్నావ్? నాకూ చెప్తే నేనూ నవ్వుతాగా" అన్నాడు నవీన్.

"ఏమండీ చిన్నప్పుడు మీరు ఉదాహరణలు బాగా బట్టీ పట్టేవారా?" ప్రశ్నించింది భర్తను.

"ఏందుకొచ్చిందా అనుమానం నీకు?"

"ఇప్పటికీ మీకు అదే బుద్ధి వుంటే అడిగాను" అంటున్న భార్య మాటలు అర్థం కాక తెల్ల మొఖం వేస్తున్నా నవీన్ పెదాల మీద ఓ ముద్దిచ్చి ఒద్దికగా కౌగిలిలో ఒదికిపోయింది నీలవేణి... నీలి మేఘం చాటు దాక్కున్న చందమామలా. ●

# మరో అల్లుడు



సుమన్ హీరోగా శరత్ దర్శకత్వంలో 'దొంగల్లుడు' చిత్రం ఇటీవలే ప్రారంభమైంది. తెలుగులో ఇంత వరకు వచ్చిన అల్లుళ్ళ టైటిల్స్‌లో ఇది మరొకటి కాగా సుమన్, శరత్ కాంబినేషన్‌లోనే వరుసగా 'పెద్దింటల్లుడు','కలెక్టర్‌గారి అల్లుడు', ప్రస్తుతం 'దొంగల్లుడు', త్వరలో చిన్న అల్లుడు చిత్రాలు వస్తున్నాయి. ఇందులో మొదటి మూడు చిత్రాల్లో వాణిశ్రీ కూడా నటించడం విశేషం. ఇలా ఒకే కాంబినేషన్‌లో ఒకపోలిక టైటిల్స్‌తో చిత్రాలు రావడం బహు అరుదు. మరో విశేషం ఈ చిత్రాలన్ని సక్సెస్ చిత్రాలే.

- నారాయణరాజు.